సమస్యలు పరిష్కరించాలని సీపీఐ వినతి

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ ప్రకాష్ రావును వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు, సీపీఐ మండల కార్యదర్శి జాలాది జాన్ బాబులు సోమవారం కలిసి మంగళగిరి పరిధిలోని ఆత్మకూరు గ్రామంలో గ్రామ ప్రజలకు వాహనదారులకు అసౌకర్యంగా ఉన్న రోడ్డును ప్రజల సౌకర్యార్థం రోడ్డుగా నిర్మాణం చేపట్టా లని వినతి పత్రాన్ని అందజేశారు. తాతా శ్రీనివాసరావు ఇంటి నుంచి దళితవాడ ఆర్సీఎం చర్చి వరకు గల రోడ్డు గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలు కారణంగా బురదమయమై వర్షపు నీరు జల మలమై రోడ్డుపై గుంటలమయమై వర్షపు నీరు నిల్వ ఉండి ప్రయాణికులు, వాహన దారులు, వృద్ధులు కింద పడిగాయాలపాలై తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారన్నారు. అడిషనల్ కమిషనర్ పరిశీలించి మురుగునీరు నిల్వ లేకుండా పారుదల అయ్యేందుకు చర్యలు తీసుకోవాలని వినతిపత్రం ఇచ్చారు. అర్జీ ఇచ్చిన వారిలో గ్రామ మాజీ సర్పంచ్ కొమ్మ నాగేశ్వర రావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుర్రంకొండ సత్యానందం, పంతగాని మరియదాసు, పి.కోటేశ్వరరావు పాల్గొన్నారు.

కౌలు రైతులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలి

విశాలాంధ్ర-దుగ్గిరాల : 2019 సీసీఆర్సీ చట్టం సవరణ చేసి 2011 కౌలు రైతుల చట్టాన్ని అమలు చేసి కౌలు రైతులందరికీ కార్డులు మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం పెరుకల పూడి, పెదపాలెం, పెద్దకొండూరు, గొడవర్రు, చిలువురూ గ్రామాలలో కౌలు రైతులతో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షులు మన్నవ నాగమల్లేశ్వర రావు మాట్లా డుతూ భూ యజమాని అంగీకారంతో సంబంధం లేకుండా నేరుగా భూమి సాగు చేస్తున్న కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. బ్యాంకులు ద్వారా ఋణాలు మంజూరు చేసి అన్నదాత సుఖీ భవ రూ.20 వేలు మంజూరు చేసి కౌలు రైతులను ఆదుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు వినతిపత్రం అందజేసేం దుకు రైతులతో సంతకాలు చేయించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్ర బాబు, కె.శ్రీనివాసరావు, డి.విజయలక్ష్మి, చంద్రశేఖర్, ఎం.రామ్ చరణ్, ఎం.అంజయ్య, రామారావు తదితరులు పాల్గొన్నారు.

విజయవంతంగా సర్వేకల్ క్యాన్సర్ వాక్సినేషన్

విశాలాంధ్ర-మంగళగిరి : సర్వేకల్ క్యాన్సర్‌తో మరణించే వారి సంఖ్య భారతదేశంలో 25 శాతంగా ఉందని, క్యాన్సర్‌పై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని రొటేరియన్ రూపరాజ్ స్పష్టం చేశారు. క్యాన్సర్ మొదటి దశలోనే గుర్తించి చికిత్స పొందడం వల్ల ఈ రోజు మీ ముందు మాట్లాడుతున్నానని ఆమె అన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి డిస్ట్రిక్ట్ గవర్నర్ శరత్ చంద్ర చౌదరి ఆధ్వర్యంలో సోమవారం మంగళగిరి వీవర్స్ కాలనీలోని మున్సిపల్ హైస్కూల్ ప్రాంగణంలో 9 నుంచి 14 సంవత్సరాల బాలికలకు క్యాన్సర్‌పై అవగా హన కల్పిస్తూ వాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్య క్రమంలో రోటరీ ఇంటర్నేషనల్ 3150 డిస్ట్రిక్ట్ గవర్నర్ శరత్ చౌదరి, రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి నూతన అధ్యక్షుడు గాజుల శ్రీనివాసరావు, కార్యదర్శి అందే మురళీమోహన్, పీడీజీ అన్నే రత్న ప్రభాకర్, రోటరీ క్లబ్ ట్రైనర్ ఇసునూరు అనిల్ చక్రవర్తి, సర్వీస్ ప్రాజెక్టు డైరెక్టర్ కాపరౌతు సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీకి అభినందనలు తెలిపిన మంత్రి లోకేష్

నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులను కమిటీ సభ్యులను టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అభినందించారు. రోటరీ క్లబ్ చేస్తున్న సేవలను కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. రోటరీ క్లబ్ చేసే సేవలకు అండగా ఉంటానని అన్నారు.

బ్యాడ్మింటన్‌లో 'సుమేధ' విద్యార్థిని ప్రతిభ

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: స్థానిక ఎన్జీవోస్ కాలనీలోని సుమేధ హైస్కూల్ నందు 51వ జిల్లా స్థాయి బ్యాడ్మిం టన్ ఛాంపియన్‌లో అండర్-11 గర్ల్స్ విభాగం సింగిల్స్, డబుల్స్ విభాగంలో ప్రథమ స్థానం సాధించిన సుమేధ హైస్కూల్ విద్యార్థి 'సంకట సాయి అక్షర' ని ఘనంగా అభినందించారు. ఈ నెల 13, 14 తేదీలలో తాడేపల్లిలో జరిగిన ఈ పోటీలలో జిల్లాస్థాయిలో అనేక మంది పోటీదారులను అధిగ మించి ప్రథమ స్థాయి సాధిం చడం గర్వకారణం అని స్కూల్ డైరెక్టర్ మున్నంగి చంద్ర శేఖరరెడ్డి తెలి పారు. మా స్కూల్ నందు చదువుతో పాటు ఆట, పాటలతో కూడా విద్యార్థులు అభివృద్ధి సాధించగలరని తెలిపారు. కార్యక్రమంలో స్కూల్ హెడ్ మాస్టర్ రాంబాబు, పీఈటీ కిరణ్ రెడ్డి, విద్యార్థిని తల్లిదండ్రులు సంకటి దుశ్యంత్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొని అభినందించారు.

17,18న సీపీఐ సమావేశాలు

– జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ వెల్లడి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ కమిటీల పనితీరు మెరుగుపడేందుకు కావాల్సిన నిర్మాణ చర్యలు తీసుకునేందుకు ఈ నెల 17, 18 తేదీలలో సీపీఐ గుంటూరు జిల్లా కార్యవర్గ, పార్టీ, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాలు నిర్వహించనున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ తెలిపారు. మల్లయ్య లింగం భవన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జంగాల అజయ్‌కుమార్ సమావేశాల వివరాలు వెల్లడిం చారు. గుంటూరు మల్లయ్యలింగంభవన్‌లోని వీఎస్‌కే హాలులో రెండు రోజుల పాటు జరుగనున్న ఈ సమావేశా లకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ హాజరుకానున్నట్లు వెల్లడిం చారు. ఆయా సమావేశాలకు జిల్లాలోని పార్టీ, ప్రజా సంఘాల సభ్యులు, సానుభూతిపరులు పాల్గొని జయ ప్రదం చేయాలని పిలుపునిచ్చారు. 17న పార్టీ జిల్లా కార్య వర్గం, 18న పార్టీ, ప్రజాసంఘాల నాయకులు, కార్య కర్తల విస్తృత స్థాయి సమావేశాలు ఉదయం 10 గంటలకు ప్రారంభమౌతాయని తెలిపారు. సమా వేశాలకు హాజరైన ముఖ్యఅతిథులు దేశంలో, రాష్ట్రంలో కొనసాగుతున్న మతోన్మాద, పైశాచిక దాడులకు వ్యతిరేకంగా, కార్పొరేట్ అనుకూల, పేదల వ్యతిరేక విధానాలకు నిరసనగా క్షేత్ర స్థాయి నుంచి కార్యకర్తలను సమాయత్తం చేయ డానికి దిశా నిర్దేశం చేస్తారని అన్నారు. అంతే కాకుండా అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్ర రాజకీయ పరిస్థితులను-సీపీఐ వైఖరిని వెల్లడిస్తా రని తెలిపారు. నేటి రాజకీయ, సామాజిక పరిస్థితు లను దృష్టిలో పెట్టుకుని గ్రామ స్థాయి నుంచి జిల్లా వరకు పార్టీ కమి టీల పనితీరు మెరుగు పడేందుకు కావాల్సిన నిర్మాణచర్యలు తీసుకుని, భవిష్య త్తులో బలమైన పార్టీ నిర్మాణానికి ఈ సమావేశాలు దోహదపడతాయని చెప్పారు. సమావేశంలో సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి, జిల్లా కార్యవర్గ సభ్యులు మేడా హనుమంతరావు, ఆకిటి అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కార నిలయంగా లోకేష్ ప్రజా దర్బార్

విశాలాంధ్ర-తాడేపల్లి: నారా లోకేష్ ఆదేశాల మేరకు మున్సిపల్, విద్యుత్ అధికారులతో కలసి ఇండస్ట్రియల్ ఏరియాలో సోమ వారం టీడీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు పర్యటించారు. తాడేపల్లి పట్టణ పరిధి లోని ఐటిసి వద్దగల ఇండస్ట్రియల్ ఏరియాలోని చిన్న పరిశ్రమల సొసైటీ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వం నుంచి తమ పరిశ్రమలకు తగిన సదుపాయాలు లేక తీవ్ర ఇక్కట్లకు గురయ్యా నని పరిశ్రమలు మూతపడే స్థితిలో ఉండగా నారా లోకేష్ దృష్టికి ప్రజా దర్బార్‌లో తమ సమస్యను వెళ్ళిన వెంటనే తమకు అండగా నిలిచి సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారని తమ సొసైటీకి కరెంట్, మంచినీరు, రోడ్లు లేక అనేక ఇబ్బందులకు గురయ్యానని.. మంత్రి నారా లోకేష్ చొరవతో తమ చిన్న పరిశ్రమలకు పరిష్కారం అవుతుందని సంతోషం వ్యక్తం చేశారు. మంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళ్లి తమకు అండగా నిలిచిన నారా లోకేష్, వల్లభనేని వెంకట్రావులకు తాడేపల్లి చిన్న పరిశ్రమల సొసైటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

సమస్యల పరిష్కార వేదికకు 230 అర్జీలు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజలు అందించిన ఫిర్యాదులను నిర్ణీత గడువు లోపు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ అధికారులను ఆదేశిం చారు. సోమవారం కలక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహిం చిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం.గంగ రాజు, డీఆర్వో పెద్ది రోజా, ఆర్డీఓ పి.శ్రీఖర్, డీఆర్‌డీఏ, డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్లు హరిహరనాథ్, పి.ఉమా దేవి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి 230 అర్జీలను స్వీకరించారు. కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈఓ మోహన్ రావు, డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి, డీసీఓ వీరాచారి, జీజీహెచ్ సూపరింటెండెంట్ కిరణ్ కుమార్, ఎల్‌డీఎం మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ దృష్టికి నియోజకవర్గ సమస్యలు

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి, తాను అనేక డివిజన్ లలో పర్యటించి ప్రజా సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఆశించిన ఫలితాలు రావటం లేదని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. సోమవారం కలెక్టర్ నాగలక్ష్మిని పశ్చిమ, తూర్పు, ప్రత్తిపాడు ఎమ్మెల్యేలు గళ్ళా మాధవి, మొహమ్మద్ నసీర్, బూర్ల రామాంజనేయులు కలిశారు. కలెక్టర్ దృష్టికి నియోజకవర్గ సమస్యలను ఎమ్మెల్యే గళ్ళా మాధవి తీసుకెళ్లారు. గతంలో ఈ పీకల వాగులో పడి ఓ బాలుడు కూడా కొట్టుకొని పోయాడని వెంటనే పీకలవాగు మరమ్మతులు చేపట్టాలని, డ్రైనేజి వ్యవస్థ, రోడ్ల ప్యాచ్‌వర్కులు నిర్వహించాలని, చెత్త తొలగింపులో నిర్లక్ష్యం వహిస్తున్నారని, నగరంలో కుక్కల బెడద అధికంగా ఉన్నదని, ఇవి ప్రజల మీద దాడులకు పాల్పడుతున్నాయని వెంటనే కుక్కల బెడదను అరికట్టాలని, వీటన్నటి పై వెంటనే చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి కలెక్టర్ దృష్టికి తీసుకొనివెళ్ళారు.

ప్రజాసమస్యలు పరిష్కారానికి కృషి : గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ప్రజా సమస్యలు పరిష్కారానికి ఖచ్చితముగా కృషి చేసి వారికి అండగా ఉంటానని మ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. సోమవారం పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజల నుండి ఆమె వినతులు స్వీకరించారు.

డిప్యూటీ కమిషనర్‌ను అభినందించిన సిబ్బంది

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి-తాడేపల్లి నగర పాలక సంస్థ కార్యాలయంలో నూతన డిప్యూటీ కమిష నర్‌గా బాధ్యతలు స్వీకరించిన శ్రీకాంత్‌కు సోమవారం నగరపాలక సంస్థ సిబ్బంది అభినందనలు తెలిపారు.

వారెంట్ నిందితుడి అరెస్టు... రిమాండ్‌కు తరలింపు

విశాలాంధ్ర-మంగళగిరి : మేల్లంపూడి కట్టమీద 2021, మార్చి 3న జరిగిన రోడ్డు యాక్సిడెంట్ కేసులో భాగంగా తీవ్రగాయాలైన సందర్భంలో కొప్పుల రమేష్ రేవేంద్రపాడు గ్రామం దుగ్గిరాల మండలం అను అతనిపై నిందితునిగా కేసు నమోదు చేయడం జరిగింది. చట్ట ప్రకారం సదరు వ్యక్తికి బెయిల్ ఇచ్చి పంపగా సదరు వ్యక్తి కోర్టుకు సక్రమంగా హాజరవనందున కోర్టు జారీ చేసిన వారెంట్‌పై సదరు నిందితుడైన కొప్పుల రమేష్ అను అతనిని అదుపులోనికి తీసుకొని హాజరపరచగా మంగళగిరి కోర్టు మెజిస్ట్రేట్ సురేష్ నిందితునికి ఏడు రోజుల రిమాండ్ విధించారు. చట్టం, కోర్టు పట్ల అజాగ్రత్త వహించకుండా కోర్టు వారి ఆదేశాలను పాటించాలని, లేనియెడల చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు.

పెమ్మసాని జోక్యంతో రద్దయిన రైళ్ల పునరుద్ధరణ

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: రైల్వే ప్రయాణికుల ఇక్కట్లను గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ఒక్క లేఖతో పరిష్కరించారు. గూడూరు-విజయవాడ, విజయవాడ-గూడూరు మీదుగా ప్రయాణించే రెండు రైళ్ల రాకపోకల రద్దును రైల్వే అధికారులతో మాట్లాడి తక్షణమే అందుబాటులోకి వచ్చేలా చేశారు. వివరాల్లోకి వెళితే.. నూతన రైల్వే లైన్ నిర్మాణం, రైల్వే సిగ్నలింగ్ ఆధునీకరణ నేపథ్యంలో ఇటీవలే 25 ప్యాసింజర్ ఎక్స్ ప్రెస్ రైళ్ళను రద్దు చేస్తున్నట్లుగా రైల్వే శాఖ ఇటీవల ప్రకటించింది. గూడూరు-విజయవాడ, విజయవాడ-గూడూరు మీదుగా రాకపోకలు సాగించే రెండు రైళ్ళను కూడా దక్షిణ మధ్య రైల్వే అధికారులు తాత్కా లికంగా రద్దు చేశారు. ప్రయాణికుల ఈ సమస్యను దృష్టిలో ఉంచుకొని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్‌కు కేంద్ర సహాయ మంత్రి సోమవారం నాడు లేఖ రాశారు. పెమ్మసాని జోక్యంతో రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ తక్షణమే స్పందించారు. విజయవాడ-గూడూరు, గూడూరు-విజయవాడ మార్గం గుండా ప్రయాణించే రైళ్ళను పునరుద్ధరిస్తూ సోమవారం సాయంత్రానికి ఆదేశాలు జారీ చేశారు.

అధికారులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలి

– విభాగాధిపతుల పనితీరుపై నగర కమిషనర్ అసహనం

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ప్రభుత్వ అధికారులు ప్రజలకు జవాబు దారీగా ఉండాలని, తాను వ్యక్తిగత సెలవులో ఉన్నప్పుడు ఆయా విభాగాధిపతులు తమ విభాగ పనితీరు పర్యవేక్షణ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని నగర కమిషనర్ కీర్తి చేకూరి జీఎంసీ విభాగాధిపతులపై అసహనం వ్యక్తం చేశారు. సోమవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, పారిశుధ్యం, పట్టణ ప్రణాళిక విభాగం నుంచి ఇవ్వాల్సిన అనుమతులు, విభాగాల వారీగా పెండింగ్ ఫైల్స్‌పై కమిషనర్ అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం, ప్రజారోగ్యానికి భంగం కల్గిగేలా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గత వారం విభాగాధిపతుల నుంచి కింద స్థాయి అధికారుల వరకు రోజువారీ వర్క్ రిపోర్ట్ ఫోటోలతో అందించాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కమిషనర్ కె.రాజ్యలక్ష్మీ, డిప్యూటీ కమిషనర్ సిహెచ్.శ్రీనివాస్, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఎస్ఈ శ్యాం సుందర్, ఎంహెచ్ఓ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

దొరికిన పర్స్ పోలీస్ స్టేషన్‌లో అందజేత

విశాలాంధ్ర-మంగళగిరి : కాజా గ్రామ సర్వేయర్ స్టాలిన్‌కు హైవే రోడ్డుపై టోల్‌గేట్ సమీపంలో రోడ్డుపై పర్స్ దొరికిందని, అందులో తనిఖీ చేయగా దానిలో ఎస్‌కే సమద్, కేఎల్ రావు నగర్, విజయవాడ అను అడ్రస్‌తో గల పాన్ కార్డ్, బ్యాంక్ ఏటీఎం కార్డ్స్, ఆధార్ కార్డ్స్ మొదలునగునవి కలిగి ఉన్నవి. దానిలో ఎటువంటి క్యాష్ లేవని కానీ విలువైన పత్రాలు ఉన్నందున అందజేస్తున్నట్లు తెలుపగా, సదరు సర్వేయర్‌ని అభినందించి ప్రజానీకం ఇదేవిధంగా ఉదార స్వభావంతో నలుగురికి సహాయపడే విధంగా ఉండాలని ఎస్సై వెంకట్ అభినందించారు. సదరు పర్సుదారుడు ఎవరికైనా తెలిసిన యెడల మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్‌కు వచ్చి తీసుకొని వెళ్లవలసినదిగా తెలియజేశారు.

ఆహార నియమాల్లో మార్పులతోనే వ్యాధులు

– గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ వీరేంద్ర యశస్వి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : నేటి ఆధునిక జీవన శైలిలో మనం తీసుకునే ఆహార నియమాల్లో వచ్చిన మార్పులు వల్లే లివర్, జీర్ణకోశ వ్యాధులు అధికంగా కనపడుతున్నాయని ప్రముఖ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ వీరేంద్ర యశస్వి పేర్కొన్నారు. నేడు చిన్న, పెద్దలలో పెరిగిపోతున్న లివర్, జీర్ణకోశ వ్యాధులకు ఆహార వ్యవహారాలలో మార్పులతో పాటు వాతావరణ కాలుష్యం కూడా మరో కారణమని అన్నారు. ఏదో గ్యాస్ట్రబుల్ అని భావించి ఏదో ఒక ఔషధం తీసుకొనడం వల్ల చిన్న సమస్యలు పెద్దవిగా తయారై ప్రాణాంతక వ్యాధులుగా మారుతున్నాయని డాక్టర్ వీరేంద్ర యశస్వి ఆవేదన వ్యక్తంచేశారు. స్థానిక అరండల్‌పేటలో ఉన్న అవగాహన కార్యాలయంలో జరిగిన ఆరోగ్య సభలో డాక్టర్ వీరేంద్ర యశస్వి మాట్లాడుతూ నేడు ప్రజలను పట్టి పీడిస్తున్న వివిధ అనారోగ్య సమస్యలకు వారు తీసుకునే ఆహారమే ముఖ్య కారణమని, మనం తీసుకునే ఆహారంలో మైదాను వాడటం చాలా తగ్గించాలని, మనం వాడే నూనెలు నాణ్యత కలిగినవి ఉపయోగించాలన్నారు. సాధారణంగా ఒకసారి కాగిన నూనెను రెండవసారి వినియోగించటం ఆరోగ్యానికి అంత మంచిది కాదని, మార్కెట్లో విరివిగా దొరికే వివిధ రకాల నూనెలను కాకుండా గానుగ పట్టించిన నూనెను, కొబ్బరి నూనెను, నువ్వుల నూనెను, ఆలివ్ ఆయిల్ లాంటి నూనెలను వినియోగించి ఆరోగ్యాన్ని కాపాడుకోవలసిందిగా సూచించారు. వివిధ ఆహారాలను తీసుకోవడం వల్ల వచ్చే గ్యాస్ట్రబుల్‌కు మితిమీరి మందులను వాడటం వల్ల. పొట్టలో మనం తీసుకున్న ఆహారాన్ని జీర్ణం చేయుటకు ఉత్పత్తి అయ్యే జీర్ణ రసాలు ప్రభావం తగ్గి మలబద్ధకానికి దారితీస్తుందన్నారు. గాల్ బ్లాడర్‌లో ఉత్పత్తి అయిన వివిధ రసాలు మన ప్రేగులకు చేరి మనం తీసుకున్న ఆహారాన్ని జీర్ణం చేయుటకు సహాయపడుతుందని. నేడు లివర్ విషయంలో అత్యాధునిక చికిత్సలు అందుబాటులో ఉన్నాయని, లివర్ మార్పిడి కూడా జరుగుతుందని, అలా లివర్ మార్పిడి చేయించుకున్న వ్యక్తులలో మంచి ఫలితాలు కనపడుతున్నట్లు చెప్పారు. బీపీ, మధుమేహం అదుపులో ఉంచుకోవా లని, అవి నియంత్రణలో లేకుంటే శరీరంలో అన్ని భాగాలకు కూడా నెమ్మది నెమ్మదిగా సమస్యలు తలెత్తుతాయని స్పష్టం చేశారు. 60 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరూ కొలనోస్కోపీ చేయించుకుంటే మంచిదని, అలా చేయించుకుంటే పేగులలో ఏమైనా పాలిప్స్ లాంటి క్యాన్సర్ గడ్డలు ఉంటే తెలుసుకొని తొలి దశలోనే చికిత్స చేయించుకొని ఆరోగ్యంగా ఉండొచ్చన్నారు. అవగాహన సభ్యులు డాక్టర్ ఎంఎన్‌వి వీరేంద్ర యశస్విని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి టీవీ సాయిరాం కోఆర్డినేటర్‌గా వ్యవహరించగా, విశ్రాంత పోలీస్ అధికారి హుస్సేన్, ఆరోగ్య విషయాల విశ్లేషకులు వీవీ రావు, అవగాహన సీనియర్ సభ్యులు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

చెట్లను పరిరక్షించాలి

విశాలాంధ్ర-తాడికొండ : చెట్లను పరిరక్షించవలసిన ఆవశ్యకత మనందరిపై ఉందని లాం గ్రామ సర్పంచి షేక్ అబిదా అలీ అన్నారు. గ్రామంలో పచ్చదనం పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా సోమవారం ముస్లిం కాలనీలో వివిధ రకాల మొక్కలను నాటారు. మొక్కలు మాను అయ్యేవరకు ప్రతిఒక్కరూ వాటిని సంరక్షిం చాలని విజ్ఞప్తి చేశారు. ఉప సర్పంచ్ టి.శేషయ్య, షేక్ సుభాని, షేక్ అఫ్జల్, షేక్ యాసిన్, దాసరి చలపతిరావు, గ్రామ కార్యదర్శి ఈ.శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

ఇసుక సరఫరాపై నిరంతర పర్యవేక్షణ

– జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : జిల్లాలో స్టాక్ పాయింట్ల నుంచి వినియోగదారులకు ఇబ్బంది లేకుండా ఇసుక సక్రమంగా సరఫరా అయ్యేలా సంబంధిత శాఖల అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ పటిష్ట ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ ఆదేశించారు. కలెక్టరేట్‌లోని వీసీ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిబంధలకు విరుద్ధంగా ఇసుక సరఫరా, నిల్వ, ఎక్కువ ధరకు విక్రయించకుండా సంబంధిత శాఖల క్షేత్ర స్థాయి అధికారులు నిరంతరం తనిఖీలు నిర్వహించటంతో పాటు ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం కేసులు నమోదు, పెనాల్టీలు విధించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇసుక సరఫరాపై వచ్చిన ఫిర్యాదులను ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరించా లన్నారు. రాయపూడి వద్ద డీ సిల్టేషన్‌కు మైన్స్, జియాలజీ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, రివర్ కన్జర్వేటర్ ఇంజనీరింగ్ అధికారుల సమన్వయంతో 10 రోజుల్లో తనిఖీ చేసి నివేదిక అందించాలన్నారు. అదే విధంగా ఇతర డీ సిల్టేషన్ పాయింట్‌లను 15 రోజుల్లో గుర్తించాలన్నారు. సమావేశంలో ఆర్డీవో శ్రీకర్, జిల్లా మైన్స్ అండ్ జియాలజీ అధికారి చంద్రశేఖర్, జిల్లా ఉప రవాణా కమిషనర్ కరీం, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు నారా యణ, జిల్లా పంచాయితీ అధికారి శ్రీదేవి, అడిషనల్ ఎస్పీ స్పెషల్ ఎన్‌ఫోర్స్ మెంట్ బ్యూరో అడిషనల్ ఎస్పీ ఎం.వెంకటేశ్వరరావు, జిల్లా భూగర్భ జలవన రుల శాఖ డీడీ వందనం, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ కళ్యాణ్ చక్రవర్తి, కొల్లిపర తహశీల్దార్ ఎస్.శ్రీనివాసరెడ్డి, తాడేపల్లి తహశీల్దార్ ఎన్.సతీష్ పాల్గొన్నారు.

ఆంధ్రులు గర్వించదగ్గ ఇంజనీర్ డాక్టర్ కెఎల్ రావు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఆంధ్రులు గర్వించదగ్గ ఇంజనీర్ డాక్టర్ కెఎల్ రావు అని సీనియర్ ఇంజనీర్ ఎన్.సదాశిం అన్నారు. స్థానిక అవగాహన సంస్థ కార్యాల యంలో భారతీయ నీటి వనరుల నిపుణులు డాక్టర్ కెఎల్ రావు జయంతి వేడుకలు కొండా శివరామిరెడ్డి ఆధ్వర్య ంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కెఎల్ రావు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సదాశివం మాట్లాడుతూ ఒక ఆచార్యుడిగా, ఇంజనీర్‌గా, కేంద్ర మంత్రిగా పని చేసిన ప్రతిభాశాలి కెఎల్‌రావు అని, ఆయన జీవితం అత్యంత విశిష్టమైందని పేర్కొన్నారు. ఫాదర్ ఆఫ్ ఇండియన్ వాటర్ మేనేజ్‌మెంట్‌గా నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ రూపకర్తగా భారతదేశానికి గణనీయమైన సేవలందించారని కొనియా డారు. కార్యక్రమంలో సింగరయ్య, భావన్నారాయణ, మురళీకృష్ణ పాల్గొన్నారు.

ఆదర్శనీయుడు కెఎల్‌రావు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : భారతదేశంలో నాగార్జున సాగర్, శ్రీశైలం, తుంగభద్ర, హీరాకుడ్ ప్రాజెక్ట్, కోసి, చంబల్, పరక్క లాంటి ఆనకట్టలను నిర్మించి హరిత విప్లవాన్ని సాధించిన మహనీయులు మాజీ కేంద్ర మంత్రి, ప్రముఖ ఇంజనీర్, పద్మభూషణ్ అవార్డు గ్రహీత డాక్టర్ కెఎల్ రావు అని జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి కొనియాడారు. స్థానిక జనచైతన్య వేదిక కార్యాలయంలో కెఎల్ రావు 122వ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మాజీమంత్రి డొక్కా మాణిక్యవర ప్రసాద్, ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, మానవత సంస్థ చైర్మన్ పావులూరి రమేష్‌లతో కలిసి లక్ష్మణరెడ్డి కెఎల్ రావు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ డాక్టర్ కెఎల్ రావు 1962 నుంచి 1977 వరకు విజయవాడ లోక్‌సభ సభ్యునిగా, కేంద్ర మంత్రిగా పని చేసి ఆదర్శనీయమైన నేతగా గుర్తింపు పొందినార న్నారు. డాక్టర్ కెఎల్ రావు కృషికి గుర్తింపుగా పులిచింతల ప్రాజెక్టుకు డాక్టర్ కెఎల్ రావు పులిచింతల ప్రాజెక్టుగా నామకరణం చేశారన్నారు. మాజీమంత్రి డొక్కా మాణిక్యవర ప్రసాద్ మాట్లాడుతూ విజయవాడలో దర్మల్ పవర్ స్టేషన్ నిర్మాణం కెఎల్ రావు మేధా సంపత్తికి నిదర్శనమన్నారు. కెఎల్ రావు రచించిన ఇండియా వాటర్ వెల్త్ పుస్తకం ఇంజనీర్లకు ప్రామాణిక గ్రంథంగా ఉందని, గంగా, కావేరి నదులను అనుసంధానం చేసే బృహత్తర ప్రణాళికకు రూపకల్పన చేసిన మహనీయులని ప్రశంసించారు. కార్యక్రమంలో బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు సిరిపురపు శ్రీధర్, మానవత పూర్వ కార్యదర్శి ఎ.రమణ బాబు, మానవత స్వచ్ఛంద సంస్థ చైర్మన్ పావులూరి రమేష్, ఉప్పల సాంబశివ రావు, సాయిరాం, జంధ్యాల రామ లింగేశ్వర శాస్త్రి, పాల్గొన్నారు.

ఖాజావలి భవిష్యత్‌లో మరిన్ని సేవలు అందించాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గత మూడు దశాబ్దాలుగా ముస్లిం సమా జం ఎదుర్కొంటున్న సమస్యలపై రాజీ లేని పోరాటం చేస్తున్న ముస్లిం హక్కుల పోరాట సమితి (ఎంహెచ్ పీఎస్)రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఖాజావలి భవిష్యత్తులో మరిన్ని సేవలు అందిం చాలని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాడిశెట్టి మురళి ఆకాంక్షిం చారు. తాడిశెట్టి మురళి కార్యాలయంలో షేక్ ఖాజావలి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. తాడిశెట్టి మురళి ఖాజావలికి శాలువా కప్పి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఖాజావలి మాట్లాడుతూ ముస్లింలు ఎదుర్కొం టున్న సమస్యలపై భవిష్యత్తులో కూడా రాజిలేని పోరాటం చేస్తానన్నారు. ముస్లిం హక్కుల పోరాట సమితి ద్వారా అనేకమంది మైనార్టీలకు న్యాయం చేశామని, రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో కమిటీలను ఏర్పాటు చేసి వాటిని బలోపేతం చేసి రానున్న రోజులలో ముస్లిం సమస్యలపై పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అమీర్‌ఖాన్, ఎస్ఎం భాష, జాకీర్ హుస్సేన్, షేక్.ఇలియాస్, షేక్. షాకీర్, షేక్.కుదీర్, షేక్.యాసిన్ పాల్గొన్నారు.

మలేరియా, డెంగ్యూ జ్వరాలపై అవగాహన



విశాలాంధ్ర-తెనాలి : సోమవారం తెనాలి పట్టణంలో మలేరియా, డెంగ్యూ జర్వలు రాకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని తెనాలి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ ఉమాకాంత్ తెలిపారు. గాంధీ నగర్, సచివాలయం పరిధిలో ఇంటింటికీ వెళ్ళి అవగాహన కల్పించారు. మలేరియా వ్యాప్తి చెంద కుండా ఉండాలంటే నీరు నిల్వ వుండకుండా, మురికి నీరు పారుదల అయ్యేలా చూసుకోవాలన్నారు. నీరు నిల్వ వున్న ప్రదేశాలలో ప్రజలకు దోమల లార్వాలు చూపించారు. ఇంటి చుట్టూ దోమ తెరలు, లెట్రిన్ ట్యాంక్ పైపులకు కూడా దోమతెరలు చుట్టుకోవాలన్నారు. జ్వరాలు వస్తే వెంటనే మలేరియా ఆఫీస్‌కి తెలియచేయాలని ఉమాకాంత్ కోరారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు మల్లేశ్వర రావు, విశ్వేశ్వరరావు, శ్రీనివాస్, షేక్ రఫీద్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

తమిళనాడ్ మర్కంటైల్ బ్యాంక్ లిమిటెడ్ గుంటూరు శాఖ, డో.నెం.24-2-49, పట్నం బజార్, చాపరాలవారి వీధి, చుండూరు మ్యాన్షన్, గుంటూరు, ఎ.పి-522003. ఫోన్ : 0863-2222964.

నిల్వల (కాటన్ బేళ్ళు) అమ్మకపు వేలం ప్రకటన

తమిళనాడు మర్కెంటైల్ బ్యాంక్, గుంటూరు శాఖ యందు ఈ క్రింద పేర్కొనబడిన ఖాతాదారులు వారి యొక్క కాటన్ బేళ్ళు గోడౌన్‌లో భద్రపరచిన ఇన్‌వాయిస్ రశీదులు కుదువపెట్టి ఋణము పొంది సకాలములో చెల్లించని కారణముగా బకాయిదారులకు వేలము నోటీసు జారీ చేయబడినది. ఈ క్రమములో నోటీసులో పేర్కొనబడిన వేలము తేది.29-07-2024న @ ఉ॥ 11.00 గం॥ల నుండి మా శాఖ ఆవరణము నందు జరుగునని యావన్మందికి తెలియచేయటమైనది.

పైన తెలిపిన నిల్వల యొక్క రిజర్వు ధర: రూ.2,89,00,000/-

బిడ్ పెంపుదల : రూ.2,00,000/- (అక్షరాల రెండు లక్షల రూపాయలు మాత్రమే)

షరతులు : 1) పైన తెలిపిన కాటన్ బసాలను కొనుగోలు చేయదలిన వారు రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్ము రూ.28,90,000/- (అక్షరాల ఇరవైఎనిమిది లక్షల తొంభై వేల రూపాయలు మాత్రమే) 'తమిళనాడ్ మర్కెంటైల్ బ్యాంక్ లిమిటెడ్' పేరుతో డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా జమచేయవలెను లేదా NEFT/RTGS ద్వారా 'తమిళనాడ్ మర్కెంటైల్ బ్యాంక్ లిమిటెడ్' గుంటూరు బ్రాంచ్, అకౌంట్ నెం.074430250803140, IFSC Code - TMBL0000074 నుండి విజయవంతమైన పాటదారుడు మొత్తం సొమ్మును(10%) తేది.27-07-2024 సాయంత్రం గం॥ 3.30 ని॥లలోపు చెల్లించవలెను.

2) వేలంలో పాల్గొనే బిడ్డర్లు ఆస్తిని పరిశీలించి మరియు సంతృప్తి చెందవచ్చును మరియు చీఫ్ మేనేజర్, 'తమిళనాడ్ మర్కెంటైల్ బ్యాంక్ లిమిటెడ్' గుంటూరు బ్రాంచ్‌ను సంప్రదించవచ్చును. ఆస్తిని తనిఖీచేసుకొనువారు గోడౌన్ నెం.1 లోని మెస్సర్స్ ఇదుపులపాడు కాటన్ మిల్స్ (ప్రైవేట్) లిమిటెడ్, సినిమా థియేటర్ రోడ్డు, గణపవరం, నాదెండ్ల మండలం, చిలకలూరిపేట దగ్గర, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522619 (ఫోన్ నెం.0863-2322865 & మొబైల్ : 9866536667 / 9150039682) సంప్రదించవచ్చును.

3) విజయవంతమైన బిడ్డరు తన/ఆమె/ వారికి అనుకూలంగా విక్రయించబడిన వెంటనే వేలం మొత్తంలో 25% (ధరావత్తు సొమ్ముతో సహా) చెల్లించాలి. మిగిలిన బిడ్ మొత్తాన్ని మరుసటి పని రోజులోపు చెల్లించాలి.

4) మిగిలిన బిడ్ మొత్తాన్ని మరుసటి పని రోజులోపు చెల్లించుటలో విఫలమైనచో బిడ్డరు పైన పేర్కొన్న కాటన్ బేల్స్‌పై తన హక్కును కోల్పోవడమే కాకుండా ధరావత్తు సొమ్మును తిరస్కరించడం/ చెల్లించిన ధరావత్తు సొమ్ము మొత్తం జప్తు చేయబడవచ్చును.

5) కాటన్ బేళ్ళను గోడౌన్ నుండి వారి ప్రాంతమునకు తరలించుటకు అయ్యే ఖర్చులను విజయవంతమైన పాటదారుడే భరించవలెను.

6) ఎట్టి కారణము చూపకనే వేలం తిరస్కరించుటగాని వేలము ఆపివేయుటగాని లేదా వాయిదా వేయుటకు గాని బ్రాంచ్ హెడ్/ బ్యాంక్ అధీకృత అధికారికి పూర్తి అధికారము కలదు.

7) ఋణగ్రహీత ఈ పత్రికా ప్రకటనను నోటీసుగా భావించవలెను.

8) పైన తెలిపిన కాటన్ బేళ్ళు రిజర్వు ధర కంటే తక్కువ ధరకు అమ్మబడవు.

9) స్టాక్ బరువు లేదా నాణ్యతకు బ్యాంక్ ఎటువంటి బాధ్యత వహించదు.

10) ధరావత్తు సొమ్మును చెల్లించే బిడ్డర్లు మాత్రమే వేలం విక్రయంలో పాల్గొనదానికి అనుమతించబడతారు.

11) వేలం నందు పాల్గొనదలచిన పాటదారులు వారి యొక్క ధృవీకరణ పత్రాలు అనగా పాస్‌పోర్టు, డ్రైవింగ్ లైసెన్స్, ఆధార్ కార్డు, ఓటర్ ఐడి కార్డు మరియు పాన్ కార్డు వంటివి ఏదైనా సమర్పించవలెను.

ఖాతా నెంబరు	ఖాతాదారుని పేరు, చిరునామా	మంజూరు తేది	గోడౌన్ చిరునామా	సరుకు	గోడౌన్‌లోని నిల్వలు
074700210250009	మెస్సర్స్ ఇదుపులపాడు కాటన్ మిల్స్ (ప్రైవేట్) లిమిటెడ్, సినిమా థియేటర్ రోడ్డు, గణపవరం, నాదెండ్ల మండలం, చిలకలూరిపేట దగ్గర, గుంటూరు జిల్లా-522619.	05/09/2022	గోడౌన్-1, మెస్సర్స్ ఇదుపులపాడు కాటన్ మిల్స్ (ప్రైవేట్) లిమిటెడ్, సినిమా థియేటర్ రోడ్డు, గణపవరం, నాదెండ్ల మండలం, చిలకలూరిపేట దగ్గర, గుంటూరు జిల్లా-522619.	కాటన్ బేళ్ళు	3892 బేళ్ళు

తేది : 15-07-2024, ప్రదేశం : గుంటూరు

సం/- బ్రాంచి మేనేజర్, తమిళనాడు మర్కెంటైల్ బ్యాంక్ లిమిటెడ్, గుంటూరు బ్రాంచి, గుంటూరు.

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

తొలి ఏకాదశి కోసం ఏర్పాట్లు పూర్తి చేయండి

– కలెక్టర్ అరుణ్ బాబు, ఎమ్మెల్యే అరవింద బాబు

విశాలాంధ్ర-నరసరావుపేట: తొలి ఏకాదశి సందర్భంగా కోటప్పకొండకు వేలాదిగా తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు, ఎమ్మెల్యే చదల వాడ అరవింద బాబులు ఆదేశించారు. సోమవారం ఉదయం స్థానిక కలెక్ట రేట్‌లోని ఎస్.ఆర్ శంకరన్ వీడియో కాన్ఫ రెన్స్ హాలులో కోటప్పకొండలో తొలి ఏకాదశి వేడుకల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ అరుణ్‌బాబు మాట్లాడుతూ ఏకా దశి సందర్భంగా గిరి ప్రదక్షిణ చేసే భక్తుల కోసం ప్రదక్షిణ మార్గం చదును చేయాలన్నారు. మార్గం ఆద్యంతం మంచినీరు అందుబాటులో ఉంచాల న్నారు. వన్య మృగాల నుంచి భక్తులకు, ఆకతాయిల నుండి వన్యమృగాలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాల న్నారు. కొండపైనా, కిందా అంబులెన్సులు సిద్ధంగా ఉంచుకోవాలని, అవసరమైన చోట మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. భక్తుల రద్దీకి తగ్గట్టుగా ట్రాఫిక్ నిర్వహణ చేపట్టాలని, ట్రాక్టర్లు, ఆటోలలో పరిమితికి లోబడి ప్రయాణికులను మాత్రమే కొండ మీదకి అను మతించాలన్నారు. వేడుకల నిర్వహణలో భాగస్వాము లయ్యే అధికారులకు, భక్తులకు చక్కటి భోజన వసతి ఏర్పాటు చేయాలన్నారు. భక్తుల అవసరాన్ని బట్టి బస్సులు నడపాలని, బస్సులు నడిచే వేళలపై ప్రచారం కల్పించాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. అదే రోజున మొహర్రం వేడుకలు జరగనున్న నేపథ్యంలో ఎక్కడా మతసామరస్యం దెబ్బతినకుండా పోలీసు శాఖ జాగ్రత్తలు తీసుకోవాల న్నారు. ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ ఆలయ ప్రసాదంలో నాణ్యత పాటించాలని, భక్తులకు వీలైనంత త్వరగా, ప్రశాంత వాతావరణంలో త్రికోటేశ్వర స్వామి దర్శన భాగ్యం కలిగేలా చూడాలని అధికారులను ఆదేశిం చారు. కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి రామచంద్రరావు, ఆర్డీవో శ్రీదేవి, దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ సత్యనారాయణరెడ్డి, జిల్లా పంచా యతీ అధికారి విజయ భాస్కర్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్.ఈ సురేష్, పంచాయతీ రాజ్ ఎస్.ఈ సుబ్బా రాయుడు, డీఎంహెచ్ఓ రవిబాబు, తహశీల్దార్ హరిబాబు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల ప్రాణాలతో చెలగాటం

– ప్రజా సంఘాల నాయకులు ఆవేదన

విశాలాంధ్ర-పిడుగురాళ్ల : ఎంతో కాలంగా డ్రైనేజీ, కాలువలలో పేరుకు పోయిన మురుగును, చెత్తను శుభ్ర పరుస్తున్న పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం శ్రద్ధ లేకుండా వారికి ఇవ్వవలసిన సేఫ్టీ వస్తువులు ఇవ్వకుండా వారి ప్రాణాలతో చెలగాటం మాడుతున్న తీరును పీడీఎం రాష్ట్ర అధ్యక్షుడు కె.శ్రీనివాసరావు, సీపీఐ పట్టణ కార్యదర్శి కృష్ణానాయక్, ఎంసీపీఐ జిల్లా అధ్యక్షులు ఓర్సు కృష్ణలు పత్రిక ప్రకటనలో ఖండించారు. గత 20 రోజుల నుంచి పిడుగురాళ్ల పట్టణం లెనిన్ నగర్, మారుతి నగర్, ఎస్సీ కాలనీ ప్రజలు డయేరియా వ్యాధి చేత తీవ్రమైన వాంతులు, విరేచనాలతో అల్లాడుతూ ఎంతోమంది కార్మికులు అనారోగ్య సమస్యలతో కొట్టు మిట్టాడుతూ, ప్రాణాలు సైతం కోల్పోయార న్నారు. పరిసరాలను శుభ్రపరచడం, సరైన వైద్య సదుపాయం కల్పించడం ప్రభుత్వ అధికారులు, పాలకుల బాధ్యత, దీనిలో భాగంగా గుంటూరు, సత్తెన పల్లి, చిలకలూరిపేట, దాచేపల్లి, మాచర్ల తదితర ప్రాంతాల నుంచి పారిశుద్ధ్య కార్మికులను తీసుకొని రావటం జరిగింది. ఎంతోకాలంగా డ్రైనేజీ కాలువలలో పేరుకుపోయిన మురుగును, చెత్తను శుభ్రపరుస్తున్న పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం శ్రద్ధ లేకుండా వారికి ఇవ్వవలసిన మాస్కులు, హ్యాండ్ గ్లౌజులు, బూట్లు ఎటువంటి సేఫ్టీ వస్తువులు ఇవ్వకుండా వారితో పని చేయించడం అంటే వారి ప్రాణాలతో చెలగాడటం ఆడుతున్నట్లేనన్నారు. స్థానిక మున్సిపల్ అధికారులు, వెంటనే స్పందించి అవసరమైన సేఫ్టీ పరికరాలను అందించాలని ప్రభుత్వాన్ని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.

కష్టపడ్డ కార్యకర్తకు గుర్తింపు : ఎమ్మెల్యే యరపతినేని

విశాలాంధ్ర-పిడుగురాళ్ల : సోమవారం పట్టణంలోని వల్లెల గార్డెన్స్‌లో టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తల సమీక్ష సమావేశం జరిగింది. ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ తన విజయానికి కష్టపడ్డ ప్రతి కార్యకర్త కష్టానికి తగిన గుర్తింపు, గౌరవం ఇస్తామన్నారు. అహం కారంతో విర్రవీగిన జగన్ మోహన్ రెడ్డికి ప్రజలు ఏ విధమైన తీర్పు ఇచ్చారో చూశా మన్నారు. ప్రజలు గత ప్రభుత్వం కంటే మనకు ఎక్కువ సీట్లిచ్చి అధికారాన్ని కట్టబెట్టారు. ప్రజలు మనకి ఇచ్చిన అధికారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గత ప్రభుత్వం ప్రభుత్వ ఆస్తులను, భవనాలను తాకట్టు పెట్టిన ఘనత జగన్ మోహన్ రెడ్డిదన్నారు. ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా కష్టపడ్డ కూటమి కార్యకర్తలకు అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో ఉన్నం నాగమల్లేశ్వర రావు, యరపతినేని నిఖిల్, అమీర్ ఆలీ, కనిగిరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

తిరునాళ్లల్లో పటిష్ట బందోబస్తు

విశాలాంధ్ర-వినుకొండ : బుధవారం జరగబోయే తొలి ఏకాదశి తిరునాళ్లల్లో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు పల్నాడు జిల్లా అడిషనల్ ఎస్పీ లక్ష్మీపతి తెలిపారు. సోమవారం కొండపైన తిరునాళ్లకు సంబంధించిన పోలీసు బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఈ నెల 17వ తేదీన జరుగు తున్న వినుకొండ తిరునాళ్లలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా కొండకు వచ్చే ప్రధాన రహదారుల్లో సిబ్బందిని ఏర్పాటు చేసి భక్తులకు అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఘాట్ రోడ్డు నుంచి ద్విచక్ర వాహనాలకు అనుమతి లేదని,కేవలం ఆర్టీసీ బస్సుల్లోనే భక్తులు కొండ పైకి చేరుకోవాలని సూచించారు. తిరునాళ్లకు వచ్చే భక్తుల పట్ల గౌరవ ప్రదంగా ఉండాలని అల్లరి మూకలను హెచ్చరించారు. వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. పట్టణ సీఐ సాంబశివరావు, ఎస్సైలు, సిబ్బంది, పాల్గొన్నారు.

దాతల సహకారం అభినందనీయం

విశాలాంధ్ర-నూజెండ్ల : దాతల సహకారం అభినందనీయమని కంభంపాడు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కన్నెబోయిన శ్రీనివాసరావు అన్నారు. సోమవారం మండలంలోని కంభం పాడు ప్రాథమిక పాఠశాలలో దాతలు గంగినేని పద్మా చంద్రశేఖర్, బోడపాటి భాస్కర్ రూ.10 వేలు విలువ గల వస్తువులను పాఠశాలకు అందజేశారు. రిటైర్ ప్రధానోపాధ్యాయులు నాగేం ద్రుడు విద్యార్థులకు రాత పుస్తకాలు, పలకలు, పెన్నులు మొదలగు వస్తువులను అందజేశారు. పాఠశాల ఉపాధ్యాయులు దాతలను అభినందిస్తూ దాతృత్వం విద్యార్థులకు ఉప యుక్తమే గాక స్ఫూర్తినిస్తుందన్నారు. ఉపాధ్యాయులు అచ్చయ్య, ప్రమీలలు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-వినుకొండ : వినుకొండ పట్టణంలో శాసనసభ్యులు సేవా తత్పరులు జీవి ఆంజనేయులు పుట్టినరోజు పురస్కరించుకొని మానవ సేవా సమితి కార్యనిర్వాహక అధ్యక్షులు పీవీ సురేష్ బాబు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. రక్తదానం చేసిన వారందరికీ జీవి ఆంజనేయులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ రక్తాన్ని ప్రభుత్వాసుపత్రికి అందించి పేద ప్రజలు ప్రాణాన్ని కాపాడటం ముఖ్య ఉద్దేశమని జీవి 59 పుట్టినరోజు కనుక 59 మంది చేత రక్త ఇప్పిస్తున్నామని పీవీ సురేష్ బాబు అన్నారు. మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జున రావు మాట్లాడుతూ మంచి ఆదర్శమైన కార్యక్రమాలు చేస్తూ పీవీ సురేష్ అందరికి ఆదర్శంగా నిలుస్తున్నాడన్నారు. మానవ సేవా సమితి సభ్యులు జాబీర్, శేఖర్, పౌలు, రామయ్య, బాజీ, రవీంద్ర, ఆంటోనీ, హుస్సేన్, మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

వైసీపీ పాపాలే నీటి సరఫరాలో శాపాలు

విశాలాంధ్ర-చిలకలూరిపేట : రాష్ట్రంలో గడిచిన అయిదేళ్లలో వైసీపీ ప్రభుత్వం చేసిన పాపాలే తాగునీటి సరఫరా విషయంలో శాపాలై ప్రజల్ని ఇబ్బంది పెడుతున్నాయని మాజీమంత్రి, టీడీపీ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. కీలకమైన తాగునీటి ప్రాజెక్టులను పడకేయించడం, కనీసం నీటి నాణ్యత పరీక్షల్ని పట్టించుకోక పోవడం వల్లనే ఇప్పుడు సమస్యలు ఒక్కొక్కటే వెలుగులోకి వస్తున్నాయన్నారు. చిలకలూరి పేట పట్టణం ఎన్టీఆర్ సుజల పథకం, పట్టణానికి తాగునీరు అందించే పాత చెరువు, కొత్త చెరువును సోమవారం ఆయన పరిశీలించారు. చెరువుల్లో జలాలు రోజురోజుకు తగ్గుముఖం పడుతుండడం, ఉన్న అరా కొరా నీరు కాస్త రంగుమారి కలుషితంగా ఉండడంతో తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రస్తుతం చెరువుల్లో ఉన్న నీరు 23 రోజుల లోపు అవసరాలకే సరిపోతాయని, అంతలోపు ప్రత్యామ్నాయాలు కూడా అన్వేషించాలన్నారు. తెలుగుదేశం గత ప్రభుత్వ హయాంలో సుమారు రూ.6 కోట్లతో నిర్మించిన ఎన్టీఆర్ సుజల పథకాన్ని వైసీపీ నిర్వీర్యం చేయడం వల్లనే ఇలాంటి దుస్థితి దాపురించిందన్నారు. చిలకలూరిపేటలో 25 అవుట్‌లెట్ పాయింట్లు పెట్టి పట్టణంలో పేదలకు రూ.2కే 20 లీటర్ల సురక్షిత నీటిని సరఫరా చేసే ప్లాంట్‌ను ఐదేళ్లుగా పాడుబెట్టారని మండిపడ్డారు.

డంపింగ్ యార్డు తరలింపుపై సీపీఐ వినతి

– జిల్లా కలెక్టర్ అరుణ్ బాబుకు సీపీఐ నాయకుల వినతి

విశాలాంధ్ర-నరసరావుపేట: పట్టణ ప్రజల ఆరోగ్యాన్ని కబళిస్తున్న నరసరావుపేట పట్టణ పరిధిలోని ఎస్ఆర్‌కేటి కాలనీ సమీపంలో ఉన్న డంపింగ్ యార్డ్‌ను వెంటనే తరలించాలని నాయకులు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమ ంలో జిల్లా కలెక్టర్ అరుణ్ బాబుకు వినతిపత్రం అందజేసి విన్నవించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ గుంటూరు-కర్నూలు బైపాస్ రోడ్డు పక్కన నరసరావుపేట పట్టణ సమీపంలో ఉన్న భారీ డంపింగ్ యార్డ్ నుండి వెలువడుతున్న దుర్వాసనలు, దోమల బెడదతో ఆ ప్రాంత ప్రజలు తీవ్ర రోగాలు పాలవుతున్నారన్నారు. ఇప్పటికే తమ పార్టీ తరఫున మున్సిపల్ కమిషనర్‌కు, జిల్లా అధికారులకు అనేకసార్లు విన్నవించామని, ఎమ్మెల్యే డాక్టర్ అరవింద బాబు దృష్టికి సమస్యలు తీసుకెళ్లామని ఇంతవరకు ఎవరూ పట్టించుకోవటం లేదన్నారు. సమస్యను వెంటనే పరిష్కరించకపోతే ప్రజా ఆందోళన చేపడతామని హెచ్చరించారు. సీపీఐ పట్టణ కార్యదర్శి వైదన వెంకట్, ఉప్పలపాటి రంగయ్య, షేక్ చినజాని సైదా పాల్గొన్నారు.

పల్నాడు జిల్లా ఎస్పీగా శ్రీనివాసరావు

విశాలాంధ్ర-నరసరావుపేట: పల్నాడు జిల్లా ఎస్పీగా కే శ్రీనివాసరావు సోమవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. విలేకరులతో మాట్లాడుతూ చరిత్రాత్మకమైన పల్నాడు జిల్లాకు రావడం సంతోషంగా వుందన్నారు. ఎన్నికల తరువాత పల్నాడులో అనేక సమస్యలు వచ్చాయని గతంలో ఉన్న ఎస్పీ వాటిని సమర్థవంతంగా పరిష్కారించారని అన్నారు. తాను కూడా జిల్లాలోని పరిస్థితులను తొందరగా అవగాహన చేసుకుని చట్టపరంగా అన్ని సమస్యలు పరిష్కరిస్తానని, చట్టవ్యతిరేకమైన చర్యలకు పాల్పడినవారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో తప్పుడు కేసులు బనాయించకుండా చూసేందుకు కృషి చేస్తానని, ముఖ్యంగా జిల్లాలో మహిళలకు రక్షణ కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటానని అన్నారు. యాంటీ డ్రగ్స్ పై జిల్లాలో 100 రోజులు క్యాంపెయిన్ చేస్తామన్నారు. పల్నాడు పోలీసులు ప్రజల సేవలు కోసం సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని ఎస్పీ శ్రీనివాసరావు కోరారు.

సబ్సిడీపై ఎరువులు అందించాలి

విశాలాంధ్ర-పెదకూరపాడు: నియోజవర్గ రైతులకు, కౌలు రైతులకు సబ్సిడీపై ఎరువులు అందించాలని పెదకూరపాడు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి మును గోడు శ్రీనివాసరావు సోమవారం ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. పత్తి, మిర్చి, పసుపు తోటకు లక్షల ఖర్చుపెట్టి వ్యవసాయం కొనసాగిస్తున్న రైతాంగానికి ఎరువులు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన అన్నారు. ప్రైవేట్ ఏరువుల దుకాణాల్లో అధిక రేట్లతో రైతులు కొని పరిస్థితి లేదని వ్యవ సాయ శాఖ అధికారులు చొరవ తీసుకొని రైతులకు సబ్సిడీపై అందించే దిశగా అధికారుల కృషి చేయాలన్నారు. ముఖ్యంగా సాగు చేసుకునే రైతులకు యంత్రాలు సంబంధించిన పనిముట్లను సబ్సిడీపై రైతులకు అందించాలని శ్రీనివాసరావు కోరారు.

మునగపాటి ప్రసాద్ సంస్మరణ సభ



విశాలాంధ్ర-మంగళగిరి : ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి బ్రెయిన్ డెడ్ అయి అవయవదానం చేసిన అమరజీవి మునగపాటి ప్రసాద్‌కి మానవతా వేదిక ఆధ్వర్యంలో జరిగిన సంస్మరణ సభలో పలువురు ప్రముఖులు సోమవారం ఘన నివాళులర్పించారు. తొలుత మంగళగిరి సాహితీ కళా వేదిక కన్వీనర్ గుత్తికొండ ధనుంజయ రావు స్వాగతం పలుకగా మానవతా వేదిక కన్వీనర్ గోలి మధు సభకు అధ్యక్షత వహించారు. జాతీయ శరీర అవయవ దాన సంఘం వ్యవస్థాపకురాలు గూడూరు సీతా మహాలక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగిస్తూ భర్తను కోల్పోయి కూడా మునగపాటి ప్రసాద్ భార్య సంధ్యరాణి అవయవదానానికి ముందుకు రావడం స్ఫూర్తిదాయకమన్నారు. సంధ్యారాణి కుటుంబానికి సావిత్రిబాయి పూలే ట్రస్ట్ ద్వారా స్కాలర్‌షిప్ రూపంలో రూ.20వేలు అందజేశారు. సంధ్యారాణికి అవుట్ సోర్సింగ్‌లో ఉపాధి కల్పించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి, స్థానిక శాసనసభ్యులు, ఐటీ మంత్రి నారా లోకేష్‌కి వినతిపత్రాలు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా అవయవదానం సంఘ కో ఆర్డినేటర్‌గా ఎంపికైన రేకా నర్మద, అందే వేంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో సీపీఎం అర్జీ



విశాలాంధ్ర-తెనాలి : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో రహదారి వేయాలని కోరుతూ సీపీఎం సోమవారం సబ్ కలెక్టర్ ప్రఖార్ జైన్‌కు అర్జీ సమర్పించారు. తెనాలి, చెంచుపేట, 29వ వార్డు, కైలాస్‌భవన్ రోడ్డు పంట కాలువ ఒడ్డున ట్రాన్స్ ఫారం దిమ్మె వద్ద నుండి కాలి బాటలో కాలువ నుండి తొలగించిన షిల్ట్ ప్లాస్టిక్ చెత్త చెదారం డంప్ చేయడం వలన అక్కడ నివసిస్తున్న 200 కుటుంబాలు రహదారి లేకుండా పోయిందని సీపీఎం తెనాలి కార్యదర్శి కె.బి.ప్రసాద్, సీనియర్ నాయకుడు షేక్ హుస్సేన్ వలి సబ్ కలెక్టర్‌కు అర్జీ ఇచ్చారు. మూడు రోజులుగా వర్షం కురుస్తున్నందు వలన కాలి బాట బురదమయమైందని, అడుగు పెట్టటానికి కూడా వీలు లేకుండా ఉందన్నారు. స్కూల్ పిల్లలు, ఉద్యోగులు, మహిళలు తమ నివాసాల నుండి బయటకు రావడానికి మార్గం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. సబ్ కలెక్టర్ గారు జోక్యం చేసుకొని అక్కడి నివాసులకు సురక్షితమైన రహదారి వేయుటకు సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు ఇవ్వవలసిందిగా కోరారు.

గౌరవ వేతనం విడుదలలో అధికారుల నిర్లక్ష్యం

విశాలాంధ్ర-దుర్గి: సార్వత్రిక ఎన్నికల విధుల్లో భాగంగా క్షేత్రస్థాయిలో బీఎల్వోలు గతేడాది జులై 21 నుంచి ఓటర్లకు చీటీల పంపిణీ వరకు ఎంతో కష్ట పడ్డినా గౌరవ వేతనం విడుదలలో అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని వీఆర్వోల మండల అధ్యక్షుడు తగరం కోటేశ్వరరావు అన్నారు. సోమవారం ఆయన విశాలాంధ్ర తో మాట్లాడుతూ మాచర్ల నియోజకవర్గం, దుర్గి మండలంలో 49 పోలింగ్ కేంద్రాలుండగా అదే సంఖ్యలో బీఎల్వోలుగా వీఆర్వోలు, సచివాలయ కార్యదర్శులు సిబ్బంది విధుల్లో పాల్గొని ఇంటింటి ఓటర్ల వివరాల సేకరణ, ముసాయిదా ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల్లో వసతుల కల్పన, జాబితాల్లో మార్పులు, చేర్పుల్లో కీలకపాత్ర పోషించిన, ఈ బాధ్యతలు అదనపు భారమైన, ఇంత కష్టపడిన పారితోషకం సకాలంలో అందలేదన్నారు. ప్రతి బీఎల్వోకు మూడు నెలలకుగాను రూ.1500 వంతున ఏడాదికి రూ.6 వేల గౌరవ భృతి చెల్లించాల్సి ఉందన్నారు. అధికారులు నిర్లక్ష్యం వీడి బీఎల్వోలకు గౌరవ వేతనం విడుదల చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక

విశాలాంధ్ర-నరసరావుపేట: వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉన్న సమస్యలను అధిగమించి, ప్రగతిని సాధించాలని జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు జిల్లా అధికారులకు దిశా నిర్దేశం చేశారు. పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ శ్రద్ధ, అంకిత భావంతో పనిచేసి జిల్లాను ఉన్నత స్థానంలో నిలపాలని అన్నారు. జిల్లాలోని మండలాల ప్రత్యేక అధికారులు వారానికి ఒక్కరోజు అనగా సచివాలయాలు, పాఠశాలలు, హాస్టల్లో, రైతు సేవా కేంద్రాలు, ప్రభుత్వాసుపత్రులు తనిఖీలు చేసి, సమస్యలు గుర్తించి వాటిని పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో మీ మాతృ శాఖలకు సంబంధించిన అంశాలపై సమీక్షించుకోవాలని తెలిపారు. 96 మంది వివిధ సమస్యలపై జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రాలు అందచేసి తమ గోడు వెలిబుచ్చారు.

పేద విద్యార్థులకు ఆర్థిక సాయం

ఎమ్మెల్యే పుట్టిన రోజు సందర్భంగా బంజార పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేత

విశాలాంధ్ర వినుకొండ : వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు జన్మదిన వేడుకలను ఆదివారం వినుకొండలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం రాత్రి ఆల్ ఇండియా బంజార సేవ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు జన్మదిన వేడుకలను ఆదివారం వినుకొండలో ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు సందర్భంగా పల్నాడు జిల్లా, బొల్లపల్లి, ఈపూరు, నూజెండ్ల, శావల్యాపురం మండలాలతో మున్సిపాలిటీలకు చెందిన ఆల్ ఇండియా బంజార సేవ సంఘం నాయకులు, బంజార ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఆదివారం రాత్రి బస్టాండ్ ఎదురుగా నున్న ఆవ్వారు పంక్షన్ హల్ లో ఎమ్మెల్యే జీవీని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం డీఎస్సీ కోచింగ్ తీసుకునే విద్యార్థులకు ఆర్థిక సహాయం చేయడానికి ముందుకు వచ్చిన ఆల్ ఇండియా బంజార సేవ సంఘం ఆంధ్రప్రదేశ్ యువజన అధ్యక్షులు జాటవత్ రాంబాబు నాయక్ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు చేతుల మీదుగా స్కాలర్షిప్ పంపిణీ చేశారు. ఆల్ ఇండియా బంజార సేవ సంఘం యువజన అధ్యక్షులు జాటవత్ రాంబాబు నాయక్ ఎమ్మెల్యేపై అభిమానంతో తాను స్వయంగా తెచ్చిన దేవుడి ప్రతిమను బహూకరించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున, టీడీపీ పల్నాడు జిల్లా అధికార ప్రతినిధి పెమ్మసాని నాగేశ్వరరావు, మీడియా ఇన్‌ఛార్జ్ వెంకటరావు, సువర్ణ కుటీర్ ఎండి మర్రి సత్యనారాయణ, ఆల్ ఇండియా బంజార సేవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

పల్లెలు ప్రగతిబాట పట్టేందుకు డిప్యూటీ సీఎం కృషి

విశాలాంధ్ర-చిలకలూరిపేట : 'గ్రామాలే దేశానికి పట్టుగొమ్మలు అని మహాత్మాగాంధీ అన్నారని, అటువంటి గ్రామాలను వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తే, కూటమి ప్రభుత్వ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ముందంజలో నిలిపేందుకు కృషి చేస్తున్నారని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి చెప్పారు. సోమవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి సాధిస్తేనే దేశాభివృద్ధి సాధ్యమని, అక్షరాస్యత, పరిశుభ్రత, స్వచ్ఛత, మద్యానికి దూరంగా ఉండటం, మౌలిక వసతుల కల్పన ద్వారా గ్రామాలు త్వరగా అభివృద్ధి సాధిస్తాయని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విశ్వసిస్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వ పాలనలో పంచాయతీలన్నీ నిధుల లేమితో అల్లాడాయని, పంచాయతీలకు రావాల్సిన నిధులు సక్రమంగా రాకపోవడం ఒక ఎత్తయితే, ధర్మంగా పంచాయతీలకు చెందాల్సిన వాటాలను సైతం గత ప్రభుత్వం ఇవ్వలేదని దుయ్యబట్టారు.

కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించేందుకు సర్వే

– అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమం క్రింద ఈ నెల 18వ తేది నుంచి ఆగస్టు 2వ తేది వరకు నిర్వహించే కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమాన్ని ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ వైద్య అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమంపై జిల్లా స్థాయి కో ఆర్డినేషన్ కమిటీ సమావేశం సోమవారం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో మొదటగా కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమంపై రూపొందించిన లఘు చిత్రాన్ని ప్రదర్శించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఏఎన్ఎం, ఆశా వర్కర్లతో పాటు ఒక పురుష సచివాలయ ఉద్యోగిని టీమ్‌గా ఏర్పాటు చేసి ప్రతి ఇంటికి వెళ్ళి సర్వే కార్యక్రమాన్ని చేపట్టాలని తెలిపారు. గత ఏడాది జూన్, డిసెంబర్ మాసాలలో కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించే సర్వే చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి జూన్ 6వ తేది వరకు 13 కొత్త కేసులను గుర్తించడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు 67 మంది రోగులకు చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. కుష్టు వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం అందించే సామాజిక పెన్షన్‌ను 322 మందికి అందివ్వడం జరుగుతుందని తెలిపారు. అనంతరం కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమంపై రూపొందించిన ప్రచార పోస్టర్లు, కరపత్రాలను ఆవిష్కరించారు.

మోడీ పాలనలో ప్రతి దినం రాజ్యాంగ హత్యా దినమే

విశాలాంధ్ర-చిలకలూరిపేట : దేశంలో అత్యవసర పరిస్థితి ప్రకటించి 50 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా జూన్ 25వ తేదీని రాజ్యాంగ హత్యా దినంగా భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ప్రకటించడం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎం.రాధాకృష్ణ తీవ్రంగా విమర్శించారు. మోడీ 10 సంవత్సరాల పాలనా కాలంలో ప్రతి దినం రాజ్యాంగ హత్యా దినమే అయినప్పుడు జూన్ 25వ తేదీని రాజ్యాంగ హత్యాదినంగా ప్రత్యేకంగా ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ పది సంవత్సరాల పాలనా కాలంలో రాజ్యాంగ వ్యవస్థలన్నిటిని పూర్తిగా నిర్వీర్యం చేసి పత్రికా రంగాన్ని కూడా తమ గుప్పెట్లో పెట్టుకుని తమకు వ్యతిరేకంగా మాట్లాడే ఏ పార్టీ నాయకుడిని అయినా, ఉద్యమకారులను అక్రమ కేసులలో ఇరికించి దేశంలో ప్రతి రోజూ భయోత్పాతాన్ని సృష్టిస్తున్న బీజేపీ పాలకులకు ఇందిరా గాంధీ నివిమర్శించే అర్హత లేదన్నారు. బీజేపీ నాయకులైన అటల్ బిహారీ వాజ్‌పేయి, ఆర్ఎస్ఎస్, శివసేన అధినేత బాల్‌థాకరేలు సైతం మద్దతు పలికిన విషయం మోడీ అమిత్ షాలకు తెలియకపోవడం ఆశ్చర్యకరంగా ఉందని దుయ్యబట్టారు. ఇప్పటికైనా బీజేపీ నాయకులు, పాలకులు దురాలోచనలు మానుకొని జూన్ 25 ప్రకటించిన కార్యక్రమాన్ని రద్దు చేసుకొని, పొరబాటు సరిదిద్దుకోవాలని రాధాకృష్ణ డిమాండ్ చేశారు.

బియ్యం, కందిపప్పు కౌంటర్ ప్రారంభం

విశాలాంధ్ర-దుర్గి : రాష్ట్ర ప్రభుత్వం పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కోరి ధరలను స్థిరీకరించేందుకు నాణ్యమైన నిత్యావసరాలను తక్కువ ధరలకు అందించే నిమిత్తం రైతు బజార్‌లో ప్రత్యేక విక్రయ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని డిప్యూటీ తహశీల్దార్ ఫణీంద్ర కుమార్ అన్నారు. మండల కేంద్రమైన దుర్గిలో చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు అడిగోప్పల శాఖ వద్ద పల్లె ప్రసాద్ దుకాణం దగ్గర రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా పౌర సరఫరాల శాఖ ఆదేశాలు మేరకు దుర్గి రైస్, దుర్గి, మాచర్ల దాల్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక విక్రయ కేంద్రాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. స్టీమ్ బియ్యం కేజీ రూ.49లకు, సాధా రణ బియ్యం కేజీ రూ.48లకు, కందిపప్పు కేజీ రూ.160లకు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు ఆధ్వర్యంలో పౌర సరఫరాల అధికారులు, రైస్ మిల్లర్లు, వ్యాపారస్తులతో గురువారం ప్రత్యేక సమావేశం నిర్వహించినట్లు ఆయన చెప్పారు. కార్యక్రమంలో సీఎస్ డీటీ మురళి, దాల్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు పల్లె ప్రసాద్, గాలి శ్రీను, స్వామి శ్రీను, పల్నాడు రైస్ మిల్లర్స్ తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహన చోదకుల న్యాయ విజ్ఞాన సదస్సు

విశాలాంధ్ర-పిడుగురాళ్ళ : పిడుగురాళ్ళ పట్టణంలోని వల్లెల గార్డెన్స్ రోడ్‌లో సోమవారం పిడుగురాళ్ల మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ద్విచక్ర వాహన చోదకులకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. హెల్మెట్ తప్పక ధరించాలని ధరించడం వలన తమ తమ గమ్యస్థానాలకు సురక్షితంగా చేరవచ్చని ప్రచారం నిర్వహించారు. ద్విచక్ర వాహనదారులు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో భార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కుమారస్వామి. సీనియర్ న్యాయవాదులు దారా చెన్నయ్య, ఉడత కోటేశ్వరరావు, ఎస్వీ కోటేశ్వరరావు, అచ్చారావు తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు రాకుండా ఫాగింగ్ చేయించాలి

విశాలాంధ్ర-నూజెండ్ల : మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఈవోపీఆర్డి రవికుమార్ అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి టి.వీరభద్రాచారి పాల్గొని ఓడిఎఫ్ ప్లస్ సర్వేను ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ పూర్తి చేయాలని తగు సూచనలు చేశారు. వర్షాలు పడుతున్నాయి కనుక గ్రామాలలో డ్రైనేజీ, కాలువలను శుభ్రం చేయిస్తూ ఎప్పటికప్పుడు శానిటేషన్ చేయించాలని, సీజనల్ వ్యాధులు రాకుండా గ్రామాలలో వైద్య సిబ్బంది సహ కారంతో ఫాగింగ్ చేయించాలని కార్యదర్శులకు సూచించారు. స్వచ్ఛ భారత్ మండల రిసోర్సు కోఆర్డినేటర్ కంచర్ల సుబ్బరామయ్య పాల్గొన్నారు.

తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా తల్లపనేని రామారావు

విశాలాంధ్ర-రొంపిచర్ల : మండలంలోని ముత్తనపల్లి గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న తల్లపనేని రామారావు తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం (టీఎన్ యూఎస్) రాష్ట్ర కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ మేరకు టీఎన్‌యూఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మన్నం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి శ్రీరామ శెట్టి వెంకటేశ్వర్లు తనను నియ మిస్తూ ఉత్తర్వులు జారీ చేశారని ఆయన సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో టీఎస్ యూఎస్ బలోపేతమునకు, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తాను ఏకగ్రీవముగా ఎన్నిక కావటానికి సహకరించిన వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. టీఎన్‌యూఎస్ రాష్ట్ర కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన రామారావుకు టీఎన్ యూఎస్ పల్నాడు జిల్లా నాయకులు నడింపల్లి సుబ్బారావు, పాలేటి శ్రీనివాసరావు, ఏలూరి అనంతమ్మ అభినందనలు తెలిపారు.

న్యాయవాదులపై విధులు బహిష్కరణ

విశాలాంధ్ర-సత్తెనపల్లి: న్యాయవాదులపై దాడికి నిరసనగా సత్తెనపల్లి న్యాయవాదులు సోమవారం విధులు బహిష్కరించారు. ఇటీవల విజయవాడలో నలుగురు న్యాయవాదులపై జరిగిన దాడి నిరసిస్తూ సోమవారం పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో న్యాయవాదులు విధులు బహిష్కరణ చేసి న్యాయదేవత విగ్రహం వద్ద నినాదాలు చేశారు. ఈ సందర్భంగా న్యాయవాదులు దివ్వెల శ్రీనివాసరావు, జొన్నలగడ్డ విజయ్ కుమార్ లు మాట్లాడారు. న్యాయవాదులపై తరచుగా దాడులు జరుగుతున్నాయని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి న్యాయవాదుల పరిరక్షణ చట్టాన్ని తీసుకొని రావాలన్నారు. న్యాయవాదులపై దాడి చేసిన వారిపై కఠినంగా శిక్షణ అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి మన్నెం వెంకటేశ్వరరావు, న్యాయవాదులు నరసింహశాస్త్రి, జూపల్లి శేషయ్య, రాజవరపు నరసింహా రావు, బూతుకురి రామిరెడ్డి, బొక్క సంగీతరావు, గుర్రం పవన్, షేక్. ఫాజులుల్లా, శావ నాగరాజు, పిల్లి సుధీర్, గుజ్జర్లపూడి సురేష్ బాబు, ఎర్ర మాసు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ విగ్రహాన్ని పగలకొట్టడం అరాచకం

విశాలాంధ్ర-సత్తెనపల్లి: ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం కొంతమంది రాజకీయ దుండగులు పగలగొట్టడం అరాచకమని పల్నాడు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గర్నపూడి అలెగ్జాండర్ అన్నారు. సోమవారం సత్తెనపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అయన విలేకరులతో మాట్లాడుతూ మాదల గ్రామంలో దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం పగలగొట్టడం జరిగిందన్నారు. ఇటువంటి చర్యలు ఆంధ్ర రాష్ట్రంలో ఎక్కడ కూడా పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి పట్టణ అధ్యక్షులు దాసరి జ్ఞానరాజ్ పాల్, ఓబిసి జిల్లా చైర్మన్ ఆక వరకు పూర్ణచంద్రరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు జెట్టి శేఖర్, పీసెస్ డెలికేట్ సీదా కృష్ణారావు, ముప్పాళ్ళ మండలం నాయకులు కోట ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

దస్తావేజులు పోయినవి

పల్నాడు జిల్లా, ఈపూరు మండలం, వనికుంట గ్రామ కాపురస్తురాలు లేటు. సయ్యద్ నాగుల్ సాహెబ్ గారి కుమార్తె సయ్యద్ కాసులు నాగుల్ అను నేను నా పేరిట సెటిల్మెంట్ రిజిస్టర్ దస్తావేజు నరసరావుపేట సబ్ రిజిష్టర్ గారి ఆఫీసులో ది.26-05-2017న డాక్యుమెంట్ నెం.6106/2017గా రిజిష్టర్ జరిగియున్నది. సదరు డాక్యుమెంట్ ది.01-07-2024న తీసుకొని వనికుంట నుండి ఈపూరుకి జిరాక్స్ నిమిత్తం వెళ్ళి జిరాక్స్ తీసుకొని వెళ్ళుచుండగా ఈపూరు గ్రామము నందు కవరులోని డాక్యుమెంట్స్ ఎక్కడో జారిపడిపోయి కనిపించియుండలేదు. నేను చుట్టుపక్కల మరియు నేను వచ్చిన మార్గ మధ్యములో ఎంత వెతికిననూ ఎక్కడా కనిపించ లేదు ఇది వాస్తవము. కావున నాయందు దయ వుంచి పై విషయములను విచారించి నాకు న్యాయం చేయగలందులకు మరియు నాకు పై డాక్యుమెంట్స్ వెతికి ఇప్పించ వలసినదిగా తమ ఘనమున మిక్కిలి ప్రార్థన.

ఒరిజినల్ సర్టిఫికెట్లు పోయినవి

పల్నాడు జిల్లా, నరసరావుపేట పట్టణం, ఎన్.జి.ఓ.కాలనీ, 1వ లైనుకు చెందిన గడగొట్టు రామారావు, తండ్రి రంగనాయకులుకు చెందిన యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా మాస్టర్ గైన్ జారీ చేసిన ఒరిజినల్ సర్టిఫికెట్స్ జిరాక్స్ నిమిత్తం తీసుకువెళుతుండగా పోయినవి.
MG 92 S4600926, 45701741 01/5, 4573550801-4573550900, MG 92 S4600926, 45701742 02/5, 4573550901 - 4573551000, MG 92 S4600926, 45701743 03/5, 4573551001-4573551100, MG 92 S4600926, 45701744 04/5, 4573551101-4573551200, MG 92 S4600926, 45701745 LS/5 4573551201-4573551300, ఇవి ఎవరికైనా దొరికిన యెడల తెలియపరచినచో తగిన పారితోషికం ఇవ్వబడును.
గడగొట్టు రామారావు
నరసరావుపేట, సెల్-9963502678